విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది. 31.12.2017.

# పదవీవిరమణ పొందిన 9 మంది పోలీస్ సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

విధి నిర్వహణలో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్‌స్టేషన్లు మరియు విభాగాలలో సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీవిరమణ చేసిన 9 మంది పోలీస్ సిబ్బంది వీడ్కోళ్ళ అభినందన సభ ది.31.12.2017న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిర్వహించిన అభినందన సభలో పదవీ విరమణ చేస్తున్న ముగ్గురు ఎస్.ఐ.లు, ఏ.ఆర్.ఎస్.ఐ., నలుగురు హెచ్‌సిలు మరియు ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపియస్ గారు పూలమాలతో సన్మానించి, పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు అభినందించి వారికి పెన్షన్ బెనిఫిట్స్ అందజేశారు.

## పదవీవిరమణ పొందిన వారి వివరాలు

1) సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ. శ్రీఎం.భగవాన్ దాస్

2) సిసిఆర్‌బి లో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ. శ్రీ బి.బాబూరావు

3) పటమట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ. శ్రీ రెహమాన్‌జానీ

4) సిటీఆర్మ్‌డ్ రిజర్వ్ ఏ.ఆర్.ఎస్.ఐ.-624 శ్రీ అబ్దుల్ ఖదీర్

5) సిటీ స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్-1036 శ్రీ కె.వి.డి.ప్రసాద్

6) 2వ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్-1134 శ్రీ వి.ఆర్.ఎం.కృష్ణ

7) మహిళా పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్-1015 శ్రీ డానియేల్ రాజు

8) సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్‌కానిస్టేబుల్-289 శ్రీ కె.వి.ప్రసాదరావు

9) భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్-1547 శ్రీ ఎంవివిఆర్ సత్యనారాయణ

కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి, లా & ఆర్డర్ 1 డిసిపి డా।। శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ ఏసిపి శ్రీ కె.కోటేశ్వరావు, ఏఓ శ్రీ రాజాభాస్కర్ విజయవాడ పోలీస్ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీ సోమయ్య మరియు అసోషియేషన్ సభ్యులు అలాగే పదవీవిరమణ చేసిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

-- xx --